RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 21 పేజీలు: 04 శనివారం 05 జూలై 2025

# 119 కాదు 153 అసెంబ్లీ సీట్లు కాబోతున్నాయ్..

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానాల పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు పెరగబోతున్నాయని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పుడున్న 119 స్థానాలు కాస్త.. 153కు పెరుగుతాయని చెప్పారు. కొత్త అసెంబ్లీ సీట్లు పెరగనున్న నేపథ్యంలో ప్రజా సేవలో ఉన్నవారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించుకుంటామన్నారు.వచ్చే ఎన్నికల్లో మహిళ రిజర్వేషన్లు అమలు అవబోతున్నాయని.. దీంతో మహిళలకు ఎక్కువ అవకాశాలు లభిస్తాయన్నారు. ఇక వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 100 స్థానాలు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 100 కంటే ఒక్క సీటు తగ్గినా నాదే బాధ్యత అని అన్నారు. అలాగే తెలంగాణలో 15 పార్లమెంట్ స్థానాల్లో దక్కించుకుంటామని జోస్యం చెప్పారు.



# ఇక మినిమమ్ బ్యాలెన్స్ టెన్షన్ లేదు



మన సాక్షి గొంతుక డెస్క్ బ్యాంక్ ఖాతాదారులకు ఇది నిజంగా పెద్ద ఊరట. ఇకపై మీ ఖాతాలో కనీస నిల్వ (మినిమమ్ బ్యాలెన్స్) లేకపోయినా జరిమానా పడదు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) ఈ నిబంధనను తొలగించిన మరుసటి రోజే ఇండియన్ బ్యాంక్ కూడా ఇదే తరహా ప్రకటన చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,కెనరా బ్యాంక్,ఇండియన్ బ్యాంక్,పంజాబ్ నేషనల్ బ్యాంక్ 2025 జూలై 1 నుండి, అన్ని సేవింగ్స్ ఖాతా పథకాలపై కనీస సగటు నిల్వ నిర్వహించనందుకు ఎలాంటి జరిమానా ఛార్జీలు లేకుండా అవాంతరాలు లేని బ్యాంకింగ్‌ను ఆస్వాదించండి" అని బ్యాంక్ ట్విట్టర్ పోస్ట్‌లో తెలిపింది.

# మీరు ఎలా వస్తారో మేము చూస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టుకు రూ.4వేల కోట్లు కావాలి. భూ పరిహారానికి కొంత మొత్తం కావాలని పేర్కొన్నారు. ఈ తరుణంలో గత వైసీపీ ప్రభుత్వం పై సంచలన వ్యాఖ్యలు చేశారు.దేవాదాయ భూములను గత ప్రభుత్వం ఇష్టారీతిన దోపిడీ చేసిందని పవన్ కల్యాణ్ విమర్శించారు.కూటమిలో కొన్ని విభేదాలు ఉంటే ఉండొచ్చు. నాయకులు తిట్టుకుంటూ ఉండకూడదు. మాపై ఎంతో నమ్మకంతో బాధ్యత పెట్టారు. కూటమిలో ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ కాదు. అన్ని వేళ్లు ఒకలా ఉండవు కానీ అన్ని వేళ్లూ కలిస్తేనే పిడికిలి అని తెలిపారు. ఒకరిని ఒకరు గౌరవించుకోవాలి.



# ఫిష్ వెంకట్ కి ప్రభాస్ 50 లక్షల సాయం..

మన సాక్షి గొంతుక డెస్క్ వెంకట్ కూతురు స్రవంతి మాట్లాడుతూ హీరో ప్రభాస్ టీమ్ నుంచి కాల్ వచ్చినట్లు తెలిపింది. ఆయన అసిస్టెంట్ కాల్ చేసి 'కిడ్నీ ఇచ్చే డోనర్ (దాత) ఉంటే ఏర్పాట్లు చేసుకోండి.ఆపరేషన్‌కు కావాల్సిన డబ్బు ఏర్పాటు చేస్తాం' అని హామీ ఇచ్చారని మీడియాతో ఆమె తెలిపింది. తన తండ్రి రక్తం గ్రూపుతో మ్యాచ్ అయ్యే దాతలు ఎవరైనా ఉన్నారేమోనని ఎదురుచూస్తున్నట్లు ఆమె ఇలా చెప్పారు.





# సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

మన సాక్షి గొంతుక డెస్క్ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తమిళగ వెట్రి కగళం(టీవీకే) పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా టీవీకే అధినేత, హీరో విజయ్ పేరును ప్రకటించింది.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే బరిలో దిగుతుందని స్పష్టం చేసింది. బీజేపీ, డీఎంకేలతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. టీవీకే పార్టీ సిద్ధాంతానికి ఈ రెండు పార్టీలు శత్రువులని పేర్కొంది.

# లోకల్ పార్టీలకు ఈసీ షాక్

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో పలు రాజకీయ పార్టీలపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక చర్యలు చేపట్టింది. గత ఆరేళ్లుగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా, కేవలం రిజిస్టర్డ్ పార్టీలుగా మాత్రమే కొనసాగుతున్న 13 పార్టీలకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.పార్టీ గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో స్పష్టమైన కారణాలతో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఆదేశించింది.రాష్ట్రంలో ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయి ఉండి ఆరేళ్లకు పైగా ఏ ఎన్నికల బరిలోనూ నిలవని పార్టీలను జాబితా నుంచి తొలగించాలని ఈసీ నిర్ణయించింది. ఈ ప్రక్రియలో భాగంగానే 13 పార్టీలను గుర్తించి చర్యలు ప్రారంభించింది. సంబంధిత పార్టీలకు నోటీసులు అందించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు అప్పగించింది.






# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

మన సాక్షి గొంతుక డెస్క్ వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రూ.10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఘనంగా నిర్వహించిన కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణం నందు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాన్ని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండప ప్రధానకార్యదర్శి నాళ్ల శ్రీనివాసరావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండప కోశాధికారి కుంచం మల్లీశ్వరి,చారుగుండ్ల నరసింహమూర్తి,మాధవరపు నాగే శ్వరరావు,మిరియాల రమణ గుప్త, కుంచం కృష్ణారావు,కపిలవాయి జగన్ మోహన్ రావు,పల్లపోతు ప్రసాదరావు,గుండేల ముత్తయ్య, మాధవరపు రమేష్ బాబు, మహంకాళి శ్రీనివాసరావు, వేములపల్లి విశ్వనాథం, కోన శ్రీనివాసరావు,కొత్తమాసు వెంకటేశ్వరరావు,భవిరిశెట్టి సాంబశివరావు,నేరెళ్ల శ్రీనివాసరావు,నంబూరు మురళి, దాచేపల్లి రాము,పల్ల పోతుల గోపాలకృష్ణమూర్తి,తదితర ఆర్యవైశ్య ప్రముఖులు,కళ్యాణ మండప కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇది ప్రజాపాలన కాదు అరెస్టుల పాలన నిర్బంధాల పాలన




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 4.ఐక్య విద్యార్థి సంఘాల పిలుపు మేరకు హలో హైదరాబాద్ చలో సెక్రెటరీ ముట్టడి నిరసన కార్యక్రమం ఉన్నందున వెళ్లకుండా అక్రమంగా ముందుస్తూ అరెస్ట్ చేసి రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్ కు బి ఆర్ ఎస్ వి నాయకులు రామిడి లక్ష్మీకాంత్ లను తరలించారు.ఈ సందర్బంగా బి ఆర్ ఎస్ వి నాయకులు మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పేరుతో 2500 మహిళలకు మోసం కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తామని మోసం మహిళా విద్యార్థులకు స్కూటీ లు ఇస్తాను మోసం నిరుద్యోగ భృతి లేదు మీ ప్రజాపాలనంత మోసం దగా కుట్ర నయవంచన ప్రతిదానికి ముందుస్తూ అరెస్ట్ లు చేయడం ప్రభుత్వం మానుకోవాలన్నారు.ఇది ప్రజాస్వామ్యం కాదు, రాజ్యాంగం కల్పించిన హక్కులను, స్వేచ్చను హరించడమే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇవాళ రాష్ట్రంలో ప్రజాస్వామ్యంను కూని చేస్తున్నదని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఇవ్వాళ రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ లేదదని,రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు.గురుకులాల పరివేక్షణ కరువైందని,రాష్ట్రములో ప్రభుత్వ బడులను గాలికి వదిలేసి రాష్ట్రములో ప్రైవేట్ స్కూల్స్ అక్రమంగా పీజుల,పాఠ్యపుస్తకాల,దుస్తుల,టై,బెల్ట్ ల పేర్లతో దోపిడీ చేస్తావుంటే వాటిని రేవంత్ రెడ్డి సర్కార్ నిరోదించే పరిస్థితి లేదన్నారు.తక్షణమే ఈ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా విద్యారంగానికి 15% బడ్జెట్ ను కేటాయించాలి అని డిమాండ్ చేశారు.



## కస్తూర్బా బాలికల ఉన్నత కళాశాలలో విద్యార్థినిల సమస్యలను అడిగి తెలుసుకున్న కొండా గోపి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో కస్తూర్బాయ్ బాలికల ఉన్నత కళాశాలలో చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి మరియు తోటి బిజెపి నాయకులతో కలిసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నార లేదా అని అలాగే టాయిలెట్స్ నీళ్ల సదుపాయం మంచిగా ఉందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాలు తయారు చేసే వారికి పలు సూచనలతో పాటుగా వారి వేతనాలు సకాలంలో అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. తర్వాత కళాశాల ప్రధాన ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు స్పందిస్తూ ఇప్పటివరకు అన్ని విధాలుగా సౌకర్యకరంగానే ఉందని,భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే మీ దృష్టికి తీసుకొస్తామని వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య నాయకులు కోరిపెల్లి శ్రీను, అనగాని రామారావు, కుందం అనంతరెడ్డి,యువ మోర్చా మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, పులి ప్రవీణ్, కొండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా సీఎం పిఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 04.జాప్యం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి అన్నారు. మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు అన్నీ సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగు తున్నట్టు తెలిపారు. అలాగే కొత్తగా సీ.ఎం.పి.ఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్దతిని తీసుకువచ్చామని అన్నారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీ.ఎం పి.ఎఫ్ పెన్షన్ సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తున్నామని అన్నారు. మధ్యవర్తులు ప్రమేయం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చు అని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మాట్లాడుతూ... ఈ ప్రయాస్ ద్వారా సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ కి సంబందించిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తు చర్యలు తీసుకుంటున్న అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, సి.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డి.వై.పి.ఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ ఆఫీసు సిబ్బంది,అన్ని గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.




## చలో హైదరాబాద్ బహిరంగ సభ

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిగ్రామస్థాయి అధ్యక్షుల భారీ బహిరంగ సభకు తరలి వెళ్లిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఎల్బీ స్టేడియంలో జరగనున్న గ్రామస్థాయి అధ్యక్షుల బహిరంగ సభకు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు సంబంధించిన గ్రామ శాఖ అధ్యక్షులు ఇతర ముఖ్య కార్యకర్తలు తరలి వెళ్లారుబి

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు మధిర నియోజకవర్గ మాజీ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గడ్డం భద్రయ్య పుట్టినరోజు సందర్భంగా వారి సతీమణి కుమారులు కోడళ్ళు మనవళ్లు మనవరాలు సహకారంతో వృద్ధులకి మతిస్థిమితంలేని వారికి పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన భద్రయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం భద్రయ్య,గడ్డం రమేష్,కే జనార్ధన్ రావు,గూడురు నాగిరెడ్డి పాల్గొన్నారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మండల నాయకుల పరామర్శ



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ అభివృద్ధి ప్రదాత, నియోజకవర్గపు పేదల పెన్నిధి, ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మండల లోని కేశిరెడ్డిపల్లి బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని కోరుకున్నారు.ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో హరి ప్రసాద్, ఇమ్మడి జితేందర్ రెడ్డి,యాదండ్ల భాస్కర్,ఇమ్మడి యాకం రెడ్డి,బందెల చంద్రమౌళి,బాపిరాజు,వినోద్, కంతి భాస్కర్,ప్రశాంత్, ఆగం రెడ్డి, పూర్మ రమేష్, ఆరే రవి ఇమ్మడి మధుసూదన్ రెడ్డి, బందెల రాజు, చల్ల అనిల్, బైరగోని సంతోష్ కుమార్, గాలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఎం డి సజ్జనార్ కలిసి న వికలాంగ సంఘా నాయకులు....



ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 4(మన సాక్షి గొంతు క ): ఆర్టీసీ ఎండీ సజ్జనార్ను కలిసి కాంగ్రెస్ పార్టీ హామీ, ఆర్టీసీ సంబంధిత వికలాంగుల సమస్యలు వివరించడం జరిగింది. వికలాంగులకు అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా మహిళల మాదిరిగా కల్పించాలి. అధికార పార్టీ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ కూడా ఇచ్చారు. వికలాంగులకు కేటాయించిన సీట్లు వారికే ఇచ్చే విధానంగా డ్రైవర్ కండక్టర్ బాధ్యత వహించాలని ఆదేశాలివ్వగలరు వికలాంగులకు 4% అనుకూలమైన ఉద్యోగాలు గుర్తించి భర్తీ చేయాలని విజ్ఞప్తి ఆర్టీసీ వాణిజ్య దుకాణాల్లో, టెండర్లలో వికలాంగులకు 5% రిజర్వేషన్లు, నామినేటెడ్ ప్రత్యేక అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అన్ని బస్ స్టేషన్లు అనుకూలంగా మార్చాలని విజ్ఞప్తి.అన్ని సమస్యలు విన్న సజ్జనార్ ఐ పి ఎస్ త్వరలో ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు





మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 4. మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, తమిళనాడు, కర్నాటక మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ హాజరయ్యారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ.... కొణిజేటి రోశయ్య గుంటూరు జిల్లా, వేమూరులో జన్మించార ని తండ్రి కిలారి కోటేశ్వరరావు గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ కౌన్సిలర్, ఛైర్మన్గా పనిచేశారని, రోశయ్య గుంటూరు హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రుడయ్యాడని అన్నారు.ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చారని తన తండ్రి రాజకీయాల్లో ఉన్నందున,రోశయ్య కూడా రాజకీయాల్లోకి ప్రవేశించారని తెలిపారు. కొణిజేటి రోశయ్య 1968లో మొదటిసారిగా 1974, 1980 లలో శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారని అన్నారు. ఆయన 2009, సెప్టెంబరు 3 నుండి 2010, నవంబరు 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశార తెలిపారు. అలాగే ఆర్థిక మంత్రిగా అనేక సంవత్సరాలు పనిచేశారన్నారు. 2009-10 బడ్జెటుతో కలిపి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టారన్నారు. కొణిజేటి రోశయ్య తెలుగు రాజకీయ నాయకులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నరుగా కూడా పనిచేశార అని అన్నారు. రాజకీయాలను వదిలేసి ఒక సామాన్య వ్యక్తి గా జీవించార ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ జి.ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 05 జూలై 2025



## నిరుద్యోగ సమస్యలు పరిష్కరించమంటే.. అక్రమ అరెస్టుల...!

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ హామీలను అమలు చేయాలని , నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని.నిరుద్యోగ యువత హక్కుల సాధనకై చలో సచివాలయం ముట్టడినీ పిలుపునిస్తే పోలీసులచే అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు అన్నారు. శాంతియుతంగా జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి,రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాజకీయ జోక్యం లేకుండా రాజీవ్ యువ వికాస్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలి.రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చలో సచివాలయ కార్యాలయాన్ని ముట్టడిని పిలుపునిస్తే పోలీసులచే అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఎన్ని అక్రమ అరెస్టులు నిర్బంధాలు పెట్టిన చలో సచివాలయం ముట్టడికి విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతలతో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా మరింత ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అరెస్ట్ అయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించిన కోడూరుశివకుమార్ గౌడ్

మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన యాట వెంకటేశం అనారోగ్యంతో సిద్దిపేట లోహిత్ సాయి హాస్పిటల్ లో చేరిన విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి రోగిని అతని కుటుంబ సభ్యులను పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి వైద్య ఖర్చులకు గాను 5000,ఐదువేల రూపాయలు, ఆర్థిక సాయం అందించిన కోడూరుశివకుమార్ గౌడ్ మెరుగైన చికిత్స కోసం ఎలాంటి సాయం అయినా అందిస్తానని భరోసా ఇచ్చారు ఆర్థిక సాయం అందించినందుకుగాను శివకుమార్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు అతనితో పాటు తేలు శ్రీనివాస్ ఉన్నారు




## మల్లికార్జున ఖర్గేకీ నడికూడా శివ ఆధ్వర్యంలో..ఘన స్వాగతం


రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా.. మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన కార్యకర్తలు
మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నుండి మహేశ్వరం కె ఎల్ ఆర్ ఆదేశాల మేరకు కార్మిక శాఖ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు నడికుడా శివ ఆధ్వర్యంలో.. కార్యకర్తలు నాయకులు అభిమానులు మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నికి మల్లికార్జున కరిగే వచ్చిన సందర్భంగా ప్రతి గ్రామాలలో నుండి ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నడుకుడా శివ ఆధ్వర్యంలో.. తరలి వెళ్లడం జరిగింది

## ఆర్టీసీ ఎం డి సజ్జనార్ను కలిసి న వికలాంగ సంఘా నాయకులు....



ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 4(మన సాక్షి గొంతు క ): ఆర్టీసీ ఎండీ సజ్జనార్ను కలిసి కాంగ్రెస్ పార్టీ హామీ, ఆర్టీసీ సంబంధిత వికలాంగుల సమస్యలు వివరించడం జరిగింది.వికలాంగులకు అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా మహిళల మాదిరిగా కల్పించాలి. అధికార పార్టీ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ కూడా ఇచ్చారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అన్ని బస్ స్టేషన్లు అనుకూలంగా మార్చాలని విజ్ఞప్తి.అన్ని సమస్యలు విన్న సజ్జనార్ ఐ పి ఎస్ త్వరలో ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు యం డి ని కలిసిన వారిలో ఎన్ పి డిఒ నల్గొండ శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ, తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివకిష్ణ, తెలంగాణ వికలాంగుల హక్కుల సాధనసమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు మరియు నవ తెలంగాణ వికలాంగుల ఫోరం అధ్యక్షుడు అజీమ్ తదితరులు ఉన్నారు



## చిన్నారికి ఆశీర్వచనాలు.

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్

చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన వంకాయలపాటి అప్పారావు మనవడి అన్నప్రసన సందర్భంగా పలువురు చిన్నారికి ఆశీర్వచనాలు అందజేసినారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి,కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య,టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సిరివేరు సైదులు,నెల్లూరు రమేష్, తోటకూరి హరీష్, చిట్టూరి నరేష్,అడపా రాంనర్సయ్య,నన్నక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## పేరుకేఇందిరమ్మరాజ్యంనెరవేరని పేదవాడి సొంత ఇంటి కల...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్




మన సాక్షి గొంతుక జులై 4 తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఇందిరమ్మ ఇల్లు ఒకటి ముఖ్యమంత్రి నే స్వయంగా పేదవాడికి ఇల్లు ఉండాలనే ఆకాంక్షతో తీసుకువచ్చిన పథకం ఇది. కానీ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తతంగం వేరుగా కనిపిస్తుంది. ఏ గ్రామాలలో తీసుకున్న కాంగ్రెస్ పార్టీ అనుచరులకు నాయకులకు తప్ప చాలా గ్రామాలలో పేదవాడికి సొంతింటి కల అలాగే ఉండిపోతుంది. కారణం లీడర్ గా చలామణి అవుతూ పార్టీలు చేంజ్ చేస్తూ అధికార పార్టీలో చలామణి అవుతున్న నాయకులకు వారి అనుచరులకు ఇందిరమ్మ ఇల్లు కట్టబెడుతున్నారని ఎంతోమంది పేదలు ఆవేదపడుతున్న విషయం. కొంతమంది పేదవారి పేరు ఇందిరమ్మ లిస్టులో వచ్చిన కూడా దానిని తీసివేసి నాయకుడు అనుచరులకు ఇవ్వడం పెద్ద ఎత్తున విమర్శలకు దారి తీస్తుంది. ముఖ్యమంత్రి తీసుకున్న పథకాలలో అగ్రస్థానంలో ఉన్న పథకం ఇందిరమ్మ ఇల్లు అటువంటి పథకం పేదవాడికి చేరకుండా పక్కదారి పట్టడం పట్ల స్థానిక ఎన్నికలకు ఇది పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే ఈ పథకం గ్రామాలలో చాలా ఎత్తున పక్కదారి పట్టడం విశేషం.



## డ్రైనేజ్ పనుల తనిఖీలో సూర్ణగంటి అర్జున్

శ్రీకృష్ణ, మాతృశ్రీ కాలనీల్లో మౌలిక వసతులపై ఫోకస్ %-% సమస్యల పరిష్కారానికి హామీ

రాజేంద్రనగర్, జూలై 4 (మన సాక్షి గొంతుక):బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ కాలనీ మాతృశ్రీ కాలనీల్లో జరుగుతున్న డ్రైనేజ్ పనులను బీఎంసీ ఫ్లోర్ లీడర్, మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ సందర్భంగా స్వయంగా పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు..ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఇంద్రకంటి శ్రీనివాస్, అమడపురం రాజు, రమేష్ బాబు, శేఖర్, రాఘవేందర్, రాజ్ కుమార్, నగేష్, డేవిడ్, కొండల్ రెడ్డి, రవీందర్ గౌడ్, చెన్నయ్య, బాలస్వామి, కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ముతియార్, చారి తదితరులు పాల్గొన్నారు.ప్రశంసల జల్లుస్థానికులు మాట్లాడుతూ “అధికారులకు ఎన్నోసార్లు వినతులు పెట్టినా స్పందన రాలేదు. కానీ అర్జున్ స్వయంగా వచ్చి పరిశీలించి, సమస్యల పరిష్కారానికి ముందుకొచ్చారు. ఇది అభినందనీయం” అని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అభ్యర్థనపై స్పందించి స్వయంగా అడిగి తెలుసుకునే అర్జున్ ధోరణిని కొనియాడారు.ఈ తనిఖీకి కాలనీలోని పెద్ద సంఖ్యలో నివాసితులు హాజరై తమ సమస్యలు వివరించారు.నిలకడగా పరిష్కారాల దిశగా అడుగులుతనిఖీలో వెలుగులోకి వచ్చిన సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుని, అవసరమైతే బడ్జెట్ కేటాయింపుల వరకు పరిగణలోకి తీసుకుంటామని అర్జున్ పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనే తన కర్తవ్యంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.




## అంగన్వాడి లో. స్టేషనరీ పలకలు పంపిణీ చేసిన లావణ్య జగన్

పెద్దపులి నాగారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో.. బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్
మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో.. టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ పలకలు స్టేషనరీ పంపిణీ చేశారు అనంతరం చిన్నారులతో.. ఆప్యాయంగా మాట్లాడుతూ తల్లిదండ్రులను అక్కడ ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్. నాగమణి తో పాటు అండాలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## త్యాగం వృధా కానీయం

సిపిఎం బచ్చన్నపేట మండలకార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్
మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేటదొడ్డి కొమురయ్య త్యాగం వృధా కానివ్వమని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించినటువంటి దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతిని పురస్కరించుకొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది . ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ కొమురయ్య మరణం వేలాదిమంది గ్రామస్తులనే కాదు నిజాం సమస్త సంస్థానంలోని ప్రజలను ఒక తాటిపై తీసుకొచ్చి తెలంగాణ సాయుధ పోరాటానికి ఉ తమిచ్చిందని అన్నారు చిరుప్రాయంలోనే తన ప్రాణాలను అర్పించాడని కొనియాడారు యువత సామాజిక మార్పు కోసం అన్యాయ లకు వ్యతిరేకంగా గొంతేతాత్త ల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుందన్నారు నేటి యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామగల్ల అశోక్ గంధమాల మనోహర్ గంగరబోయిన సమ్మయ్య బొడ్డు కరుణాకర్ భాషెట్టి శోభ కర్రె రాములు కొమ్ము శిరీష కస్తూరి కవిత తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతుల కు ప్రభుత్వ రెవిన్యూ పట్ట ఇవ్వాలని సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణకివినతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం



తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం, తునిగి నూతల, రాజావరం శివారులను కలుపుకొని సుంకిశాల తండా రైతులకు రిహాబిటేషన్ క్రింద 1400 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని ఆ భూమిని పైలట్ ప్రాజెక్టులో భాగంగా సర్వే చేయడం కూడా జరిగిందని ఫారెస్ట్ అధికారుల గెజిట్ తీయకపోవడం వలన గిరిజన రైతులకు పట్టాలు రాకుండా ఆగిపోయిన విషయాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కి రైతులు వివరించడం జరిగింది అదేవిధంగా ఎల్లాపురం శివారు 255 సర్వే నెంబర్ లోని చెకోలం తండా, ఎల్లాపురం తండా, పిల్లి గుండ్ల తండా గిరిజన రైతులకు ప్రభుత్వ రెవెన్యూ పట్టాలు ఇవ్వాలని కోరారు ఈ విషయంపై సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ స్పందిస్తూ అవసరమైతే సిసిఎల్ అధికారులతో మాట్లాడి రైతులకు పట్టాలు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్జిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్, టిఆర్జిఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత రమేష్ నాయక్ గిరిజన నాయకులు జటావతులాలు నాయక్ రమావత్ లాలూ నాయక్ కోడవత్ హనుమంతు, మెగావత్ భాస్కర్, సపావత్ కృష్ణ నాయక్, పాల్తి నరేష్ ఉపేందర్ పాల్తి రాము తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# తెలంగాణ తొలి అమరుడి వర్ధంతి ఘనంగా నిర్వహించిన కురుమ సంఘం



శంషాబాద్, జూలై 4 (మన సాక్షి గొంతుక):తెలంగాణ త్యాగ గాథల స్ఫూర్తిగా నిలిచిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు మామిడిపల్లి జంగయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు కర్రె మధుసూదన్, శీలం కృష్ణ, కడల అనిల్ కుమార్, విజయ్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు."కొమురయ్య త్యాగాలు కొత్త తరానికి మార్గదర్శకం" %-% మామిడిపల్లి జంగయ్య"నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి, తెలంగాణ ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి వీరుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన ఆశయాల సాధన దిశగా నేటి తరం కృషి చేయాలి," అని మండల అధ్యక్షుడు మామిడిపల్లి జంగయ్య అన్నారు."కొమురయ్య పోరాటం తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం" %-% కర్రె మధుసూదన్"తెలంగాణ ఉద్యమ చరిత్రలో దొడ్డి కొమురయ్య స్థానాన్ని మరవలేం. ఆయన చేసిన త్యాగం వెలకట్టలేదని, కొత్త తరం యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని" కురుమ సంఘం నాయకుడు కర్రె మధుసూదన్ చెప్పారు."కొమురయ్య ఆశయాలే తెలంగాణ నిర్మాణానికి బలమైన పునాదులు" %-% శీలం కృష్ణ"ప్రజల హక్కుల కోసం అణచివేతకు తలొగ్గకుండా పోరాడిన కొమురయ్య జీవితం, నేటి పాలకులకు ఆత్మపరిశీలనకు తావిస్తుంది," అని శీలం కృష్ణ అభిప్రాయపడ్డారు.స్థానిక ప్రజలు, యువత భారీగా హాజరు %-% పౌరభోజనంతో ముగింపు,ఈ కార్యక్రమానికి స్థానికులు, యువత, కురుమ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం తరపున పౌరభోజనాన్ని ఏర్పాటు చేశారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం సాగు న్యాయ యాత్ర: భూమి సునీల్




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై రైతులకు సాగు చట్టాలపై తెలంగాణ వ్యవసాయ రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా భూమి సునీల్ మాట్లాడుతూ రైతులకు చట్టాలను చుట్టాలుగా చేయడమే లక్ష్యంగా లిఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో సాగు న్యాయ యాత్ర చేపడుతుందని అన్నారు. దఫా యాత్రలో భాగంగానే ఈరోజు గుర్రంపోడు మండలానికి చేరుకొని రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించడం కోసం రైతుల న్యాయ అవసరాలపై అధ్యయనం చేయడానికి లిఫ్స్ సంస్థ బృందం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 28 నుంచి అక్టోబర్ 2 వరకు 8వేల గ్రామాల మీదుగా 2400 కిలోమీటర్లు పర్యటించినట్లు తెలిపారు. రైతులు దుక్కి దున్నే నాటి నుంచి పండించిన పంటను మార్కెట్లో విక్రయించే వరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, మారుతున్న సవాళ్లకు తగ్గట్టుగా సాగు సాఫీగా సాగడం కోసం ఎన్నో చట్టాలు వచ్చాయన్నారు. భూమి వ్యవసాయానికి సంబంధించి ఇప్పుడు రాష్ట్రంలో 200 పైగా చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. భూమి సమస్యలు ఉన్నతమైనప్పుడు నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు, పురుగుల మందు, వల్ల నష్టం వాటిల్లినప్పుడు మార్కెట్ మోసాలు జరిగినప్పుడు, పంటల భీమా అందనప్పుడు, రైతులకు చట్టాలతో అవసరం ఏర్పడుతుందన్నారు. అందుకే ప్రతి రైతుకు చట్టాలు తెలియాలని ఆ చట్టాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. రైతుల కోసం సాగుతున్న ఈ యాత్రలో ప్రతి రైతు పాల్గొని భూభారతి చట్టాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఆర్ ఐ, రైతులు మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం కెఎల్ఆర్



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ ఆదేశాల మేరకు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య తో పాటు .. మరియు మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రమేష్, లోకేష్ రెడ్డి,రాష్ట్ర రాజధాని హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాక సందర్భంగా టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ ఆదేశాల మేరకు సిహెచ్ యాదయ్య ఆధ్వర్యంలో..కాంగ్రెస్ పార్టీ ముఖ్య విభాగాలు, అదేవిధంగా ముఖ్య కార్యకర్తలు మల్లికార్జున ఖర్గే సభకు భారీ కేఎల్ఆర్ ఆదేశాల మేరకు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిహెచ్ యాదయ్య నేతృత్వంలో ప్రదర్శనగా బయలుదేరడం విశేషం. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగాన్ని రూపుమాపే విధంగా భారతీయ జనతా పార్టీ కుట్రలు పన్నుతోందని ఇందులో భాగంగానే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరిగిందని రాజన్న పై జరుగుతున్న కుట్రను ముక్తకంఠంతో నిలదీసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారాధ్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చుతారని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆరోపించారు. రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కేంద్రంలో బీజేపీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా ప్రజలు బలపరచాలని అన్నారు. బీజేపీ పాలనలో దళిత, గిరిజన మైనార్టీలతో పాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, వారిపై దాడులు నిత్యం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరిచి దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమాలతో ప్రజలను చైతన్యపరచడం జరిగిందన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీ సమీకరణతో ముందుకు రావడం పట్ల ఆయా మండలాల అధ్యక్షులను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులను, వివిధ విభాగాల నాయకులకు కార్యకర్తలకు ఎలెక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు..

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి...



మన సాక్షి గొంతుక / తొర్రూరు జులై 4.తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం గొల్ల కురుమలే కాకుండా సబ్బండ వర్గాల ప్రజలు కృషి చేయాలని, దొడ్డి కొమురయ్య ఉద్యమస్ఫూర్తితో గొల్ల కురుమ యువత తమ హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీ.ఎం.పీ.ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య, సంఘం సీనియర్ నాయకులు బొమ్మనబోయిన వెంకన్న లు పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమ్మనబోయిన యాకయ్య, బొమ్మనబోయిన వెంకన్న లు సంయుక్తంగా మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య అమరత్వం తెలంగాణ సాయుధ పోరాటానికి మరింత ఉద్యమాన్ని రగిలించిందని... తెలంగాణ సాయుధ పోరాటంలో ఓ గొల్ల కురుమ యువ నాయకుడు దొడ్డి కొమరయ్య ముందు నడిచి అమరత్వం పొందడం మన గొల్ల కురుమల అందరికీ గర్వకారణమని... వారి బాటలో పయనిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఒక గొల్ల కురుమలకే కాకుండా దొడ్డి కొమరయ్య తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు ఆయన అమరత్వం బాసటగా నిలిచిందని.... అణగారిన వర్గాల కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం భూమి బుక్కి పేద ప్రజల విముక్తి కోసం అమరుడయ్యాడని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, నూకల హరీష్, జిఎంపిఎస్ తొర్రూరు మండల కార్యదర్శి మద్దెల రాజు, ఉపాధ్యక్షులు సర్వి నగరాజు, ఎర్రం రాజు, సహాయ కార్యదర్శి పెద్దబోయిన కుమార్, గిరిజన సంఘం నాయకులు భీమా నాయక్, బహుజన సామాజిక కార్యకర్త మాలోత్ సురేష్ బాబు, ఎస్సీ సామాజిక కార్యకర్త, జర్నలిస్టు వెల్తూరి పూర్ణచందర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి, జర్నలిస్టు పున్నం సారయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు కొండ వెంకన్న, వృత్తి ప్రజా, కుల గొల్ల కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?..

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. మండల్ యూత్ కార్యదర్శి పల్స కిరణ్ గణేష్ గౌడ్ మాట్లాడుతూ...నిరుద్యోగులు చలో సెక్రటేరియట్ కి పిలుపునిచ్చిన నేపథ్యంలో భాగంగా ఉదయం అరెస్ట్ చేసినా పోలీసులు.ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నెరవేర్చకుండా నిరుద్యోగులను మోసం చేసినా రేవంత్ రెడ్డి.ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా అని చెప్పిండో తక్షణమే జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారు నిర్బంధపాలన కొనసాగిస్తున్నాడు..ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూన్న%శీ% అరెస్ట్ చేసినా వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.... పల్స కిరణ్ గణేష్ గౌడ్ కందుకూరు మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ కార్యదర్శి

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






షాద్‌నగర్, జూలై 4 (మన సాక్షి గొంతుక. రాజమోని రవీందర్ గౌడ్)ఈ దేశంలో వాస్తవికమైన సామాజిక న్యాయం అమలవ్వాలంటే, అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు చేరాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన తప్ప వేరొక మార్గం లేదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన "జై బాపూ %-% జై భీమ్ %-% జై సంవిధాన్" సభలో పాల్గొనడం కోసం షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి 600 వాహనాల్లో సుమారు 3000 మంది కార్యకర్తలతో భారీ కాన్వాయ్ తరలించబడిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ%-% "బీజేపీ కేంద్రంలోకి వచ్చి రాజ్యాంగాన్ని తుంచేయాలన్న కుట్రలో ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను తుడిచిపెట్టాలన్న దుష్టయత్నంలో భాగంగా కార్యకలాపాలు చేస్తోంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అంటే బీజేపీని ఓడించాల్సిందే. ఇందుకోసం కాంగ్రెస్ పార్టీనే బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది" అని హితవు పలికారు.మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ "ప్రస్తుతం బీజేపీ పాలనలో దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలు భద్రత లేని వాతావరణంలో ఉన్నారు. ప్రజాస్వామ్యం సాక్షాత్తు భద్రత కోల్పోతోంది. ఈ నేపథ్యంలో ప్రజల్లో చైతన్యాన్ని కలిగించేందుకు కాంగ్రెస్ జాతీయ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టింది. ఎల్బీ స్టేడియం సభ ద్వారా ప్రజల్లో కొత్త ఆశ, కొత్త నమ్మకాన్ని నింపగలుగుతున్నాం" అని అన్నారు.ఈ భారీ కాన్వాయ్‌ను షాద్‌నగర్ నియోజకవర్గంలోని 6 మండలాలు, 2 మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు, మండల నేతలు, యువజన, మహిళా విభాగాల నేతలు సమన్వయంతో నిర్వహించారు. ప్రతి వాహనానికి ప్రత్యేక బాధ్యతలతో పర్యవేక్షణ ఏర్పాటు చేయడం, ఎల్బీ స్టేడియం సభకు అత్యుత్తమ ప్రాతినిధ్యాన్ని అందించడం పార్టీకి ఉన్న క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచింది.సభ విజయవంతం కోసం పని చేసిన మీడియా ప్రతినిధులకు, కార్యకర్తలకు, నాయకత్వ బృందానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సభ కేవలం ఒక రాజకీయ సమావేశం కాదు... దేశ రాజకీయాల్లో మార్పుకు నాంది కావచ్చని నేతలు ధీమాగా పేర్కొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 05 జూలై 2025



# దొడ్డి కొమురయ్య అమరత్వం.. మరువలేనిది.

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. దత్తు నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ధీరుడు నూనూగు మీసాల యుక్తవయసులోనే తన ఉడుకు నెత్తురుతో నేల తల్లికి రక్త తిలకం దిద్ది, పోరు శంఖం ఊదిన ధీరుడు దొడ్డి కొమురయ్య. అణిచివేతలే తిరుగుబాటుకు పురుడు పోస్తాయనేందుకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఒక నిదర్శనమైతే, సామాన్యులు త్యాగాలతో అసామాన్యులుగా చరిత్రలో నిలిచిపోతారనేందుకు నిలువెత్తు సాక్ష్యం దొడ్డి కొమురయ్య. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల అణచివేత, అరాచకాలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేదలు చేసిన ఒక చారిత్రక తిరుగుబాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఈ పోరాట తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం, దోపిడి, అణచివేతలపై నిస్వార్థంగా, ధైర్యంగా పోరాడేందుకు స్ఫూర్తి పతాకం.దొడ్డి కొమురయ్య ఒక సాధారణ గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించిన యువకుడు. నిజాం పాలనలో భూస్వాములు, దొరలు రైతులను, కూలీలను దోపిడీ చేస్తూ, వెట్టిచాకిరీ, అన్యాయమైన పన్నులతో అణచివేస్తున్నారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రైతులు, కమ్యూనిస్టు నాయకులు ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారు.ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కర్రోల చంద్రయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏ .రాజు, సిపిఐ మండల కార్యదర్శి పి దేవేంద్ర గౌడ్ మునగపాటి నవీన్, బాలయ్య, మహేందర్ రమేష్, కృష్ణ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు...

## రక్తదానం చేసిన యువకులు...
## మహా అన్నదానం నిర్వహించిన పార్టీ శ్రేణులు...
## భారీ సంఖ్యలో హాజరైన కార్యకర్తలు, అభిమానులు...




మన సాక్షి గొంతుక/ తోరూర్ జూలై 4.తోరూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తొర్రూర్ మండల మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది, ముందుగా బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి దయన్నకు బిఆర్ఎస్ శ్రేణులు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం దయన్న





అభిమానులు శ్రేయోభిలాషులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం లో కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్,తొర్రూర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీరామ్ సుధీర్,పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిలు నలమాస ప్రమోద్ ,కుర్ర శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, పెద్ద వంగర,మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,కాలు నాయక్, కర్నే నాగరాజు, జై సింగ్, మాజీ కౌన్సిలర్ గుగులోత్ శంకర్ , పేర్ల జంపా,రాయిశెట్టి వెంకన్న ,మయూరి వెంకన్న ,లేగల వెంకటరెడ్డి, పినాకపాణి, కడెం యాకయ్య, మంగళపల్లి ఆశయ,స్వామి నాయక్, భూసాని ఉప్పలయ్య, దొనికెనా కుమారస్వామి, బాలు నాయక్, మెకానిక్ రాజు, గుగులోతు రమేష్, నిమ్మల శేఖర్, ముద్దం వీరారెడ్డి, మహిళా నాయకులు కల్లూరి కళావతి ,సుచరిత ,ముత్యాల సోమేశ్వరి,శీలం లింగన్న గౌడ్, గడిల సాయిలు, కొండ వెంకన్న బుర్రి మురళి, గుంటుక కుమార్, దానం రమేష్, పీఎం కృష్ణ, గుంటుక వెంకటేష్ ,దీకొండ శీను, పెద్ద బోయిన రామ్మూర్తి, మాలిక్, అనుదీప్ ,మారోజు నరేష్,,గోసంగి భాస్కర్, బిఆర్ఎస్ తొర్రూర్ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన కె హెచ్ ఆర్

జులై 4 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామానికి చెందిన దుంపల కిషన్ రెడ్డి కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి,కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు యాస ఇంద్ర రెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు కోర బిక్షపతి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రమేష్,భాష బోయిన ఉప్పలయ్య,కాలే మల్లేష్, పల్లెర్ల సత్యనారాయణ,తాజా మాజీ ఎంపీటీసీ ఘనగాని మల్లేష్,మండల యూత్ అధ్యక్షులు ప్రతి కంఠం శాంతన్ రాజు, టి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, నాయకులు యాస మహేందర్, నాతి మల్లికార్జున్, గజ్జెల్లి మహేష్, రహీంఖాన్ పేట మహేష్, లోడి ప్రదీప్ గౌడ్,పొన్నగాని జహంగీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,



# ప్రధానమంత్రి మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే: మల్లికార్జున్ ఖర్గే

మన సాక్షి గొంతుక /హైదరాబాద్, ఎల్బీ స్టేడియం: తెలంగాణలో జరిగిన సామాజిక న్యాయ సమరభేరి సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్ర ప్రభుత్వం పై తీవ్రంగా విమర్శలు చేశారు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెబుతున్న ప్రతీ మాట అబద్ధమని, తమ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేసినట్లు గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఖర్గే మండిపడ్డారు.ఈ సభలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జాతీయ పార్టీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ వ్యవహారాల ప్ర?ర విధేయురాలు మీనాక్షి నటరాజన్, ఇతర మంత్రులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ కూడా సభకు హాజరై, తన సంఘీభావాన్ని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, “కేంద్ర ప్రభుత్వ విధానాలు సామాజిక న్యాయం దెబ్బతిన్న విధంగా ఉన్నాయి. బలహీన వర్గాలకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదు” అన్నారు.సభలో పాల్గొన్న నేతలు సామాజిక సమానత్వం, ఆర్థిక పురోగతి, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పార్టీ తీసుకుంటున్న చర్యలను వివరించారు.



# దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రజల కోసం వీరమరణం పొందిన సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు.. శ్రీ దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి సందర్భంగా వారికీ ఘన నివాళులర్పించడం జరిగింది మండల ప్రెసిడెంట్ సురేందర్రావు సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి కొమ్ము బాలయ్య తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల బేస్ మీట్ లెవెల్ పనులను పూర్తిచేసి ఆన్ లైన్ లో నమోదు చేయాలి:

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల బేస్ మీట్ లెవెల్ పనులను త్వరగా పూర్తిచేసి ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ - 2005 కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. వనమహోత్సవంకు సంబంధించిన విషయాలను అధికారులకు తెలిపారు. గ్రామాలలోని పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. డ్వాక్రా గ్రూపు సీసీలతో మాట్లాడి వాళ్లతో చర్చించిన తర్వాత లోన్ లను ఇప్పించాలని చెప్పారు. నేషనల్ పంచాయతీ అవార్డ్స్ 2005కి సంబంధించిన అంశాలు, 2023- 24 కి సంబంధించిన తొమ్మిది థీమ్స్ ల గురించి అధికారులకు తెలిపారు. ఎంజిఎన్ఆర్ఇఎస్ కి సంబంధించిన అంశాలపై అధికారులతో కలిసి ఎంపీడీవో చర్చించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారులు, ఎంపిఓ, ఏపీఓ, ఏఈఈ, ఎంఈఓ అక్బర్, ఐసిడిఎస్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, సూపరిండెంట్ హౌస్ ఆఫీసర్, ప్రోగ్రాం ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, డ్రగ్స్ పై చర్యలు తీసుకోండి కె ఎస్.ప్రదీప్ సి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) హైదరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి, డ్రగ్స్ ప్రాంతాల్లో నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతూ..నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, డ్రగ్స్ తీసుకునే యువత రోజుకి పెరిగిపోతున్నది. దీంతో అర్ధరాత్రి నిర్మానుష్య ప్రదేశాలను ఎంచుకొని వచ్చి పోయే వారిని, మరి ముఖ్యంగా ఆడపిల్లల్ని అటకా యిస్తూ వేధిస్తున్నారు. ప్రధానంగా విద్యానగర్ రైల్వే స్టేషన్, అడిగినట్టు బ్రిడ్జి కింద, అక్కడ ఉన్న కమ్యూనిటీ హాల్ ను అడ్డగా మార్చుకొని డ్రగ్స్ ను సేవిస్తున్నారు. ఆడపిల్లల్ని ఏడిపిస్తున్నారు. విద్యానగర్ మార్క్ భవన్ కి కొంత దూరంలో వీధిలైట్లు పగలగొట్టి, చీకటిలో చెట్ల నీడన డ్రగ్స్ బ్యాచి గుమ్మిగూడుతుంది. కావున రాత్రి వేళల్లో పోలీసు యంత్రాంగం గస్తీ కాస్తూ, పెట్రోలియం నిర్వహిస్తూ డ్రగ్స్, గంజాయి సేవిస్తున్న ఆకుతాయిలపై చర్యలు తీసుకోవాలని, ఏరియాలో డ్రగ్స్, గంజాయి రహిత ఏరియాగా మార్చాలని కోరుతున్నాం. అలాగే స్కూల్ నుండి కళాశాల వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో .కె. ఎస్ ప్రదీప్, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు,ఎం.రవికుమార్,పి.వై.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి,బివిఎస్ కృష్ణ, కొల్లూర్ భీమేష్, పి వై ఎన్ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు, కుంభోజి కిరణ్,నరేష్, రాజు, ఆంజనేయులు, నవీన్, రమేష్, కృష్ణ, జయ ప్రసాద్ పాల్గొన్నారు



# పేదింటి ఆడబిడ్డలకు వరంగా కళ్యాణలక్ష్మి - షాదీముబారక్

## రాజేంద్రనగర్‌లో 501 చెక్కుల పంపిణీ %-% లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, (మన సాక్షి గొంతుక):పేదల ఆడపిల్లల పెళ్లి భారం తల్లిదండ్రులపై ఉండకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలు వందలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మొత్తం 501 లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. వీటిలో 426 మంది షాదీ ముబారక్, 75 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు ఉన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“పేద ప్రజల ఆడపిల్లలకు వివాహ సమయంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ పథకాలను రూపొందించింది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ లబ్ధి అందేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాన్ని ఎడారి మాటలకే కాకుండా, చేతల్లోకి తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రతి గ్రామానికీ సంక్షేమం అందాలనే ధ్యేయంతో ముందుకెళు_న్నాం,” అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. తమ కుమార్తెల పెళ్లి ఖర్చుకు ఎంతో ఉపశమనం లభించిందని పేర్కొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేకరికి అండగా ప్రెస్ క్లబ్ బృందం

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక మండలం లో పత్రికా విలేకరి గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు. ద్విచక్ర వాహనం పై కింద పడి తీవ్ర గాయాలతో విశ్రాంతి తీసుకుంటున్న మండలం లోని బిరోలు గ్రామానికి చెందిన పత్రిక విలేఖరి దామల్ల భాస్కర్ నీ మండల ప్రెస్ క్లబ్ బృందం.శుక్రవారం కలిశారు. ఈ సందర్భం గా ఆయనకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పసులాది సత్యనారాయణ, కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పోలే పొంగు నాగరాజు ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ కూరపాటి విజయ్ గాదరి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## వేణుగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు వెలువ

### ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: 15వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన వెదిరే వేణుగోపాల్ రెడ్డి కి ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. వేణుగోపాల్ రెడ్డి న్యాయ రంగంలోని అసాధారణ సేవలను, నిబద్ధతను, సమాజం పట్ల ఆయన చూపే సమర్పణ భావాన్ని కొనియాడారు. నిరుపేదలకు న్యాయం అందించి, సమాజంలోని వెనుకబడిన వర్గాలకు సేవలు అందించాలని ఆయన కోరారు. వేణుగోపాల్ రెడ్డి నియామకం న్యాయ వ్యవస్థలో సమర్థవంతమైన సేవలకు, నీతి నిజాయితీలకు ఒక గొప్ప గుర్తింపుగా భావిస్తూ, ఆయన ఈ పదవిలో మరింత ఉన్నతంగా రాణిస్తారని భిక్షపతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొట్టంల ఆంజనేయులు పాల్గొని, వేణుగోపాల్ రెడ్డి నిరంతర సామాజిక సేవలను ప్రశంసించారు.



## కర్గే రాకతో కాంగ్రెస్ లో కొత్త ఉత్సాహం.. కేఎల్ఆర్

### మహేశ్వరం నియోజకవర్గము నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు బయలుదేరారు కేఎల్ఆర్

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి నుండి కెఎల్ఆర్ ఆధ్వర్యంలో..ఎల్బీ స్టేడియంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున తరలి వెళ్తున్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ జలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ మాజీ కౌన్సిలర్ కెంఛె లక్ష్మీనారాయణ రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మసున రవికుమార్ జలపల్లి మున్సిపాలిటీ ఐ ఎన్ టి సి ప్రెసిడెంట్ నవీన్ గౌడ్. యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ నవాజ్ ఇరవెల్లి శాంతమ్మ.. బాలాజీ. బీరధార్. సంపంగి నరసింహ. బొజ్జ రమేష్ మేరాజ్ పటేల్ మల్లికార్జున్ బబ్బు చాంద్ బండారి పరమేష్. పూప్పల మాణికం.నాయకులు ఈ కార్యక్రమంలో కృష్ణ వేణి. గోవిందమ్మ. చిట్టెమ్మ సునీత శనిల మమత ఇందిరమ్మ కమిటీ సభ్యులు, . అధ్యక్షులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## పారుపల్లిలో వీధి కుక్కల బెడద పట్టించుకోని అధికారులు



జులై 4 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(యం)మండల పరిధిలోని పారుపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా వీధి కుక్కలతో అనేక మంది ప్రజలు అలాగే మూగజీవాలు పశువులను గొర్రెలను కూడా కరవడం జరిగింది,గత మూడు రోజుల క్రితం నాగవెల్లి నరసింహచారి వీధి కుక్కలు దాడి చేయడం జరిగింది, దురదృష్టవశాత్తు మళ్లీ అదే వ్యక్తిని విధి కుక్కలు దాడి చేయడం జరిగింది ,అతన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆత్మకూర్ తరలించగా అక్కడ సంబంధించిన ఇంజక్షన్ అందుబాటు లేకపోవడం సరైన చికిత్స అందించకపోగా భువనగిరి ఏరియా హాస్పిటల్ తరలించా మానడం పరిపాటిగా మారింది, అంబులెన్స్ కు కాల్ చేయగా అవి కూడా అందుబాటులు లేకపోవడం చాలా దురదృష్టకరం, ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి కుక్కల బెడదని అరికట్టాలని సంబంధిత ఇంజక్షన్ మండల కేంద్రంలో అందుబాటులో ఉంచాలి, అంబులెన్స్ కూడా మండలానికి ప్రత్యేకంగా నియమించాలని కోరుచున్నాం,భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశారు,



## ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములుకు సతీ వియోగం

### -పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు సతీమణి కొండిగారి ముత్యాలమ్మ గురువారం అర్ధ రాత్రి గుండె పోటుతో కన్నుమూశారు.ఈ విషయం తెలుసుకున్న బిర్ఏస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములును వారి కుంటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు జెర్కొని రాజు, మడుపు వేణు,మడుపు శివసాయి, మాజీ కౌన్సిలర్లు శంఖర్ నాయక్, ఆకుల సురేష్, కొండ్రు ప్రవీణ్, వరికుప్పల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## పెద్ద జానంపేటలో పోచమ్మ దేవాలయంలో ఘనంగా కుంకుమర్చనలు



షాద్ నగర్, జూలై 4 (మన సాక్షి గొంతుక):ఆషాఢ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని పెద్ద జానంపేట 12వ వార్డులో ఉన్న పోచమ్మ దేవాలయంలో భక్తిశ్రద్ధలతో కుంకుమర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా నిర్వహించారు.పూజా కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఎ. అభిలాష్, అమరలింగేశ్వర ప్రవీణ్, రేటికల్ నందీశ్వర్, ఆకుల ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు దిలీప్, ఆర్. ఎన్. రాజు, సుదీప్ జాదవ్, గంద్రతి శివయ్య, రాజయ్య, గంద్రతి కిరణ్, కిరణ్, ఎం. కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. దేవాలయ పూజారి ఉమాపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల సందర్శనతో ఆలయ పరిసరాలు కట్టెక్కినట్లయ్యాయి. కార్యక్రమం ముగింపు సమయంలో భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు. స్థానికులు దేవిని దర్శించుకుని క్షేమం కోరారు.

## ఉపాధి హామీ రికార్డుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి



జులై 4 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఉపాధి హామీ పనులపైన 15 వ విడత సామాజిక తనిఖీ సంబందించిన సమావేశం నిర్వహించడం జరిగింది, 2024-25 ఆర్థిక సంవత్సరం లో చెప్పట్టిన ఉపాధి హామీ పనుల పైన తనిఖీ నిర్వహించడం కోసం తనిఖీ బృందం రావడం జరిగింది, తనిఖీ బృందానికి కావలసిన రికార్డు అంత ఇవ్వాలని ఉపాధి హామీ సిబ్బంది కి ఎంపీడీఓ ఆదేశాలు ఇస్తూ,తనిఖీ గ్రామాలలో నిష్పాక్షపాతంగా నిర్వహించాలని,ఎంపీడీఓ తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ పద్మావతి,తనిఖీ బృందం ఎస్ఆర్పి నర్సయ్య, ఏపీవో రమేష్, ఈసీ,టి ఏ ఎస్,పి ఎస్ ఎస్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు,



## చిన్నారి ఆశీర్వదించిన తాజా మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూర్(ఎం)మండలం, పారుపల్లి గ్రామానికి చెందిన దుంపల కిషన్ రెడ్డి కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు తాజా మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల మాజీ సర్పంచులపోరం అధ్యక్షులు లగ్గాని రమేష్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యాస ఇంద్ర రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాస కవిత, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, టిఆర్ఎస్వి సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, లోడ్ ప్రదీప్, బూడిద మహేష్, తదితరులు పాల్గొన్నారు,

## అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నివాళి అర్పించిన వెంకటేశ్వర్లు ముదిరాజ్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 4 హైదరాబాద్ అల్లూరి సీతారామ రాజు 129వ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల దొరల గుండెలో వణుకు పుట్టించిన సీతారామరాజు ఆనాడు తెలుగు వీర లేవరా దీక్ష భూమి సాగర దేశమాత స్వేచ్ఛ కోరి తిరుగుబాటు చేయ రా అనే నినాదంతో ప్రజలను చైతన్యవంతం చేసి బ్రిటిష్ వాళ్ళని భారతదేశం నుంచి తరిమి కొట్టిన మహావీరుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన అన్నారు. అటువంటి మహా నుభావునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికుని మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 04. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకతీయ కాలనీకి చెందిన గొల్లపెల్లి శ్రీనాథ్(25) ఆర్ఎంపీ డాక్టర్ నగేష్ ఇంజక్షన్ చేయడంతో మృతి చెందినట్లు మృతుని తండ్రి శ్రీనివాస్ తెలిపారు. మృతుడు శ్రీనాథ్ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్ గా రామకృష్ణాపూర్ సివిల్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహించేవారు. శు క్రవారం ఉదయం కడుపునొప్పితో భగత్ సింగ్ నగర్ లోని ఆర్ఎంపి డాక్టర్ నగేష్ వద్దకు కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. నగేష్ శ్రీనాధుని పరీక్షించి కడుపునొప్పికి ఇంజక్షన్ చేసి టాబ్లెట్ ఇచ్చి ఇంటికి పంపించారు. ఇంటికి వెళ్లిన వెంటనే శ్రీనాథ్ నోటిలో నుండి నుర్సులు కక్కుతూ పడిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనాధుని మంచిర్యాలలోని వసుధ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే శ్రీనాథ్ చనిపోయినట్లు నిర్ధారించారు. ఆర్ఎంపీ వైద్యులు నగేష్ వేసిన ఇంజక్షన్ టాబ్లెట్ వల్లే శ్రీనాథ్ చనిపోయినట్లు కుటుంబ సభ్యులు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు.

## చేనేత కార్మికుల 33 కోట్ల రుణాలను మాఫీ చేసినందుకు

### ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తొర్ర విషు



జులై 4 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు మాట్లాడుతూచేనేత కార్మికులకు 33 కోట్ల రుణాలను మాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి,చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి,బీర్ల ఐల య్య కి,శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనువాసు, జిల్లా నాయకుల సుల్తాన్, పురుషోత్తం,మండల అధ్యక్షుడు ఎలగందుల మహేష్,సభ్యులు పెంట శంకరయ్య, రచ్చ బిక్షపతి, వంగరి బుచ్చి రాములు, నల్ల నరసయ్య, వంగరి రమేష్, వంగరి శీను, బొజ్జ వెంకటేష్, ఎలగందుల రాములమ్మ ,రచ్చ కమలమ్మ తదితరులు పాల్గొన్నారు,

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 05 జూలై 2025



## గుండెపోటుతో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కలకొండ శ్రీను మృతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం మాటూరు గ్రామనికి చెందినతెలంగాణ మలిదశ ఉద్యమ కళాకారుడు తన యొక్క గానంతో డప్పు దరువుతో తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో తెలంగాణ ప్రజలకు ఉద్యమ ఆకాంక్షను రగిలించిన కలకొండ శ్రీను (బొట్టు శీను) (3-7-2025) నిన్న మధ్యాహ్నం సుమారు 3:00 గంటలకు గుండెపోటు కారణంగా స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూ వారి స్వగృహంలో(మాటూరు గ్రామంలో) కీర్తిశేషులు కలకొండ శ్రీను (బొట్టు శీను) ను పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకటరెడ్డి- గంగాభవాని మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, రాగడప మాజీ ఎంపీటీసీ మాదా వెంకటేశ్వర్లు



## బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: రాజ్యాంగ స్ఫూర్తిని మేల్కొలిపే ఉద్దేశంతో,భారత రాజ్యాంగ విలువలను చాటి చెప్పేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీం జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా ఎల్బి స్టేడియం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శేఖర్ మామ, బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, మూడేళ్ల వెంకట్ రెడ్డి, నంది వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముచ్చర్ల యాదగిరి, ముచర్ల వెంకట్ రమణ, పంది సుధాకర్, కొంగరి బిక్షపతి మూలి విష్ణుతదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా ఎస్సై వేణు వివాహవేడుకలు....

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 4 హైదరాబాద్ వరంగల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆర్షం వేణు శ్రావ్య వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో లచ్చయ్య నీలమ్మ దంపతుల కుమారుడైన ఆర్షం వేణు శ్రావ్య మెడలో తాళి కట్టి తన జీవితంలోకి ఆహ్వానించాడు. ఈ వేడుకలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రతిపక్ష నేతలు పోలీసు అధికారులు హాజరయ్యారు. అలాగే ఆర్షం వెంకటమ్మ వెంకటయ్య దంపతుల అతిపెద్ద కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఈ వేడుకలు ఆహ్లాదకరంగా జరిగాయి. పెళ్లి వేడుకలు అనంతరం పలు రాజకీయ పార్టీ నేతలు పోలీస్ అధికారులు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## బోనకల్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక..

మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7న 31వ ఆవిర్భావ వేడుకలు పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా స్థానిక బోనకల్ గ్రామంలో యం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ అధ్యక్షతన జరిగిన నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ నిర్మాణ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు మంద అశోక్ మాదిగ పాల్గొని నూతన గ్రామ కమిటీ ఎన్నిక జరపడం జరిగింది. ఈ ఎన్నికలో బోనకల్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మంద వినోద్ మాదిగ ఎన్నికయ్యారు. కమిటీ ఎన్నిక అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీ ఎన్నిక సభ్యులు అంతోటి ముత్తి స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షులు మంద నవీన్ మాదిగ మంద వేణు మాదిగఅన్నపాక ప్రసాద్ మాదిగ అంతోటి లక్ష్మీ గోపీనాథ్ మాదిగనారపోగు విజయ్ మాదిగ

## హింద్ మజ్దూర్ సభ రాష్ట్ర కార్యవర్గ సమావేశం




శంషాబాద్, జూలై 4 (మన సాక్షి గొంతుక):తెలంగాణ హింద్ మజ్దూర్ సభ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం శంషాబాద్‌లో ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. నర్సయ్య అధ్యక్షతన సమావేశం జరగగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేబ్బ రామారావు, ఉపాధ్యక్షులు కుమార్ స్వామి, ఉపేందర్, ఖజానాదారు భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా హింద్ మజ్దూర్ సభ అధ్యక్షుడు, జిఎంఆర్ విమానాశ్రయ డ్రైవర్లు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి. మల్లేష్ యాదవ్ ఈ సమావేశానికి ఆతిథ్యం అందించాడు.సభలో నాయకులు మాట్లాడుతూ, “కార్మిక హక్కుల కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తోంది. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించేలా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాం. ఐక్యతతోనే సమ్మె విజయవంతం అవుతుంది” అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జూలై 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు.సమావేశంలో పరిశ్రమలు, రవాణా, సేవా రంగ కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చ జరగగా, కీలక తీర్మానాలను ఆమోదించారు.

## రోడ్డు ప్రమాదంలో యంగల అప్పయ్య మృతి



మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన యంగల అప్పయ్య తండ్రి రాఘవులు (50) కలకోట గ్రామంలో మోతాదుగా ఇ ఆర్ ఏ గా విధులు నిర్వహించేవాడు. తెలంగాణ ప్రభుత్వం వీరిని రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి తప్పించి వీరికి ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో లస్కర్లుగా నియమించారు. రోజులాగే తన విధి నిర్వహణలో భాగంగా బోనకల్ తన బైక్ పై వెళ్తుండగా రావినూతల గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి సుబాబుల లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్థానికులు గమనించి 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందారు. అప్పయ్య కు భార్య మరియమ్మ ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు.

## తహసీల్దార్ ను సన్మానించిన జర్నలిస్టులు






మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రామానుజాచారి ని, డిప్యూటీ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన శంకర్ ని, బచ్చన్నపేట మండల టి డబ్ల్యూ జె ఎఫ్ యూనియన్ అధ్యక్షుడు, రిజిస్ట్రేషన్(272/2023) ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జంగిలి సాయిబాబా ఆధ్వర్యంలో జర్నలిస్టులు పాల్గొని శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో ఏం జరిగినా ముందుగా సమాచారం తెలిసేది జర్నలిస్టులకు అని ఎలాంటి సమాచారం తెలిసిన మా దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా టి డబ్ల్యూ జేఎఫ్ ఉపాధ్యక్షుడు చింతల మధు కృష్ణ, ప్రధాన కార్యదర్శి చింతల రాజిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా వనమైన వెంకటేష్ గౌడ్, మండల ఉప అధ్యక్షుడు కోడూరి కార్తీక్, కోశాధికారి మినుకురి లక్ష్మణ్ రెడ్డి, సహాయకార్యదర్శి అల్వాల రాజు, ఎండి సలీం పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుంచి పడి కల్లు గీతా కార్మికుడు మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:తాటి కల్లు కోసం తాటి చెట్టు పైకి ఎక్కిన గీతా కార్మికుడు కాలుజారి పడి మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పోల్కంపల్లి గ్రామానికి చెందిన గుండ్ల జంగయ్య 56 సంవత్సరాలు. తాటికల్లు అమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే కల్లు కోసం చెట్టు ఎక్కిన జంగయ్య ప్రమాదవశత్తు జారి కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనను గమనించిన స్థానికులు జంగయ్యను ఆసుపత్రికి తీసుకువెళ్లే ప్రయత్నం చేశారు. మార్గ మధ్యలోనే జంగయ్య మరణించాడు. మృతుడికి భార్య జంగమ్మ, కుమారుడు అనిల్ కుమార్, వివాహమైన కుమార్తె ఉన్నారు. కుమార్తెకు ముగ్గురు పిల్లలు ఉండగా, ఆమె భర్త ఇదివరకే మృతిచెందగా కుటుంబం ఆర్థికంగా కష్టాలలో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. కొడుకు అనిల్ కుమార్ కి ఇంకా వివాహం కాలేదు. జంగయ్య మృతితో గ్రామంలో విషాద చాలు అలుముకున్నాయి.

## శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్





కొత్తూరు, జూలై 4 (మన సాక్షి గొంతుక):శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు శంషాబాద్ డీసీపీ రాజేష్ తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీలో సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో అడిషనల్ డీసీపీ పూర్ణచంద్రరావు, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. శంషాబాద్ డీసీపీ రాజేష్ స్వయంగా హాజరై తనిఖీలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డీసీపీ రాజేష్ మాట్లాడుతూ, “కొత్తూరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇతర రాష్ట్రాల ప్రజలు అధికంగా నివసిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో గుట్కా తయారీ, గంజాయి విక్రయాలు, అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు.కార్డన్ సెర్చ్‌లో భాగంగా సరైన పత్రాలు లేని 31 వాహనాలను సీజ్ చేశారు. అలాగే 10 కేజీల గుట్కా, 85 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో 10 మంది సీఐలు, 20 మంది ఎస్సైలు, 100 మంది హెడ్ కానిస్టేబుల్స్, ఏఎస్ఐలు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.డీసీపీ రాజేష్, సీఐ నరసింహారావు వెంట కలిసి పలు కాలనీల్లో పర్యటించారు. ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వామ్యులవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.